అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

## కార్మిక బీమా.. ఏదీ ధీమా!

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు వైద్య సేవలందించాల్సిన ఈఎస్ఐ వైద్యంలో నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి. వైద్యం చేయించుకునేందుకు వచ్చినవారికి ఒకవైపు వైద్యులు లేకపోవడం మరోవైపు కావాల్సిన మందులు దొరక్కపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పేరుకు మాత్రమే కార్మిక బీమా ఉన్నదని, కార్మికులకు వైద్యంలో ధీమా ఎక్కడున్నదని వాపోతున్నారు. తూతూ మంత్రంగా సేవలు.. గ్రేటర్ పరిధిలో సుమారు 10 లక్షల మంది ఈఎస్ఐ కార్డులు కలిగి ఉన్నారు. ఖైరతాబాద్, బాలానగర్, సనత్‌నగర్. చప్పల్‌బజార్, చిక్కడపల్లి, చిలకలగూడ, డబీర్‌పురా, ఫతేనగర్, గోల్కొండ, గోషామహల్, హిమ్మత్‌పురా, కవాడిగూడ, విద్యానగర్, రామంతాపూర్, రాణిగంజ్, సికింద్రాబాద్, తార్నాక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈఎస్ఐ డిస్పెన్సరీలకు నిత్యం ఒక్కో సెంటర్‌కు రోజుకు 150 మంది వివిధ అనారోగ్య సమస్యలతో ఔట్ పేషెంట్లు వస్తుండటం గమనార్హం.

## ఉద్యోగుల్లో అధికమవుతున్న గుండెజబ్బులు

సిటీబ్యూరో, మే 10 అమృత్ తెలంగాణ: యువ ఉద్యోగుల్లో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ సమస్యను ఎదుర్కొనడంలో భాగంగా హైదరాబాద్‌లోని స్టార్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో స్టార్ హెచ్‌ఆర్ సమ్మేళనం 2025 నిర్వహించారు. 120కు పైగా ప్రముఖ సంస్థల హెచ్‌ఆర్‌లు, ఆరోగ్య పర్యవేక్షకులు, కార్యాలయ నిర్వహణాధికారులు హాజరై, ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణపై చర్చించారు. నిత్యం ఆరోగ్య తనిఖీలు, మానసిక ఒత్తిడి తగ్గించే కార్యక్రమాలు, ఆరోగ్యవంతమైన ఆహారం, విరామాలు వంటి అంశాలను సంస్థ సంస్కృతిలో భాగం చేయడం అవసరమని పలు సంస్థలు సూచిస్తూ తమ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణకు తీసుకుంటున్న ముందస్తు చర్యల గురించి వివరించారు. శారీరక చలనం లేకపోవడం, అసమయ భోజనాలు, అధిక ఒత్తిడి వంటి కారణాలతో.. రక్తపోటు, మధుమేహం, అధిక బరువు, నిద్రలేమి వంటి సమస్యలు యువతను వేధిస్తున్నాయని వైద్య నిపుణులు హెచ్చరించారు.

సంపుటి: 01 సంచిక : 213. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.11.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# దొరల పాలన కాదు..ఇందిరమ్మ ప్రజా పాలన



అశ్వారావుపేట:అమృత్ తెలంగాణ: గత పదేళ్ళు పాలించిన దొరలం కాదు, దోపిడీ దారులం కాదు.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలకులం అని తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు అన్నారు. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట మండలంలో శనివారం సుమారు రూ.50 కోట్లు వ్యయం నూతనంగా నిర్మించనున్న 5 విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టే కార్యక్రమం అశ్వారావుపేటలోని పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు మాట్లాడుతూ.. దొరల పాలన కోసం దోపిడీ దారులు ఏకం అవుతున్నారు. తస్మాత్ జాగ్రత్త అంటూ తెలంగాణ ప్రజలను హెచ్చరించారు. నువ్వు, నీ కుటుంబం, నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయమా? అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్దేశించి ప్రశ్నించారు. రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా అని అన్నారు. ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి దోపిడీ చేయడానికి మేము అధికారంలోకి రాలేదు అని స్పష్టం చేసారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నాము అని ప్రకటించారు.

ఏ ఒక్క రైతు సోదరుడు గాని, విద్యుత్ వినియోగదారుడు ఇబ్బంది పడకూడదని స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ విన్నపంతో అశ్వారావుపేట నియోజకవర్గంలో 6 సబ్ స్టేషన్ లు మంజూరు చేసాం అని హర్షం వ్యక్తం చేసారు. ఒకే నియోజకవర్గంలో ఒకేసారి రూ.40 కోట్లతో 6 సబ్ స్టేషన్ లు మంజూరు చేయడం ఎమ్మెల్యే ఆదినారాయణ పట్టుదలకు నిదర్శనం అన్నారు. పదేళ్లు పాలించిన టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని జలగల్లా పీల్చి పిప్పి చేసింది అని ఆవేదన వ్యక్తం చేసారు. అడ్డగోలుగా సంపాదించిన డబ్బు ఫామ్ హౌస్ నుండి ఖర్చు పెడుతూ సభలు పెట్టి నోటికొచ్చినట్టు మాట్లాడతారు అని ఎద్దేవా చేసారు. గతంలో మీరు ఇచ్చిన హామీలు ఒక్కటైన అమలు చేశారా? ఆని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చ లేదు అని, కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు తెచ్చి గోదావరిలో పోశారని వాపోయారు. ఏడు లక్షల కోట్లు అప్పు మా మీద పడేసారు అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్ళు ఒకేసారి మంజూరు చేసుకున్నాం చెప్పారు. పదేళ్ళలో ఒక్క సారైనా గ్రూప్ వన్ పరీక్ష పెట్టారా అన్నారు.

ఏడాదిలో 57 వేల ఉద్యోగాలు ఇచ్చాం, మరో ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చే పనిలో ఉన్నాం అని తెలిపారు. రూ.9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాస్ ద్వారా నిరుద్యోగులకు ఆసరా కల్పిస్తున్నాం అని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకం ఆపలేదు అని, ఇంకా పెంచి పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. ధనిక రాష్ట్రాన్ని దివాళా తీసిన నీకు పదేళ్లలో సన్న బియ్యం ఇచ్చే సోయి రాలేదు ఎందుకు అని ఎద్దేవా చేసారు. 90 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పథకం ప్రవేశ పెట్టాం అన్నారు. మీ పదేళ్ల పాలనలో గిరిజన నియోజక వర్గాల్లో అటవీ పట్టా భూముల సాగు విషయంలో మహిళలను చెట్టుకు కట్టేసి కొట్టారు అని తెలిపారు. రూ.12,500 కోట్ల నిధులతో గిరిజనులు వ్యవసాయం కోసం ఇందిర గిరి జల వికాస్ పథకాన్ని ప్రవేశ పెడుతున్నాం అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చి ఎన్నికల హామీ నిలబెట్టుకుని పేదల కళ్ళలో ఆనందం చూస్తున్నాం తెలిపారు. పేదలకు మంచి చేయడానికి కేబినెట్ మొత్తం సంక్షేమ పథకాలు రూపకల్పన చేస్తున్నాం అన్నారు. పేదలకు సాయం చేయడానికి కేసీఆర్ కి, కేటీఆర్ కి, హరీష్ రావుకు మనసు ఒప్ప లేదన్నారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ నీ మీరు మూలకు పడేస్తే మేము ఆ వ్యయ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి 90 లక్షల కుటుంబాలకు ఉచిత వైద్యం అందిస్తున్నాం అన్నారు. స్త్రీలకు ఉచిత బస్ ప్రయాణాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకువచ్చింది అని తెలిపారు.

ఉచిత బస్ పథకం ఆపేయాలని కేసీఆర్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. పోషకాహారం ఇవ్వాల్సిన హాస్టల్స్ విషయంలో పదేళ్లు కేసీఆర్ పట్టించుకోలేదు అని, మేము అధికారంలోకి రాగానే డైట్ చార్జీలు 40 % కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచాం అని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రపంచంతో పోటీ పడేలా ఉండాలని ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాలకు తగ్గకుండా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నాం అని, అశ్వారావుపేటలోను ఒక స్కూల్ కు త్వరలో శంఖుస్థాపన చేస్తామన్నారు. పదేళ్లు రాష్ట్ర సంపద మొత్తం దోచుకుని వరంగల్ సభలో కేసీఆర్ కాంగ్రెస్ మీద బురద జల్లుతున్నారు అని తెలిపారు. ఇందిరా క్రాంతి ద్వారా రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చి ప్రతి మహిళ తలెత్తుకుని బతికేలా చేస్తున్నాం అన్నారు. రాష్ట్ర సంపద నాలుగు కోట్ల ప్రజలకి పంచుతాం తప్ప కేసీఆర్ మాదిరి దోచుకోము అని ఉద్ఘాటించారు. మన ప్రజా ప్రభుత్వంలో మెరుగైన పాలన చేసుకుందాం అని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం పార్కలగండి లో రూ. 2.24 కోట్లతో,అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం లో రూ. 3.10 కోట్లతో, తిరుమలకుంట లో రూ. 3.15 కోట్లతో, కావడిగుండ్ల లో రూ. 2.24 కోట్లతో,అశ్వారావుపేట పట్టణంలో రూ. 2.53 కోట్లతో నూతనంగా చేపట్టబోయే 33/11 కెవి సబ్ స్టేషన్ ల శంకుస్థాపనకు,అదేవిధంగా రూ. 24.46కోట్ల అంచనా వ్యయంతో 33 కేవీ ఫీచర్ ల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు.

రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. అశ్వారావుపేట నియోజకవర్గం కొన్ని దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉంది అని,అలాంటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ధ్యేయం అని, అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో విద్యుత్ వెలుగులు నింపేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నాం అన్నారు. వైఎస్సార్ హయాంలో ప్రతీ తండాకు, ప్రతీ గ్రామానికి నాణ్యమైన విద్యుత్ తో పాటు ఉచితంగా విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే నని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నాణ్యమైన విద్యుత్ ఇచ్చేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటుంది తెలిపారు. ఎనిమిదో అద్భుతం కాళేశ్వరం కడుతున్నాం అని చెప్పి రాష్ట్రాన్ని దోచుకున్న ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని ఎద్దేవా చేసారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది అని వాపోయారు. అయినప్పటికీ వాటన్నిటిని తట్టుకుని వారు చేసిన తప్పిదాలను సరిచేస్తూ ఎన్నికల్లో ఇచిన ప్రతీ హామీని నెరవేరుస్తూ వస్తున్నాం అన్నారు. ఎవరికీ ఉపయోగపడని ధరణిని పక్కన పెట్టి ప్రతీ ఒక్కరికీ ఉపయోగ పడేలా భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకు వచ్చాం అన్నారు. విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తున్నాం, నిరుద్యోగ యువతకు ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చాం, రాజీవ్ యువ వికాస్ పేరుతో త్వరలోనే ప్రతీ నిరుద్యోగికి ఉపాధి కల్పించేందుకు లోన్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు.

గత ప్రభుత్వంలో కోళ్ల ఫారాల్లో, పాడుబడిన రైస్ మిల్లు ల్లో ఉన్న గురుకులాలను పక్కన పెట్టీ ఇంటిగ్రేటెడ్ గురుకులాల పేరుతో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో వేల కోట్ల రూపాయలతో గురుకులాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది అన్నారు. హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం, మనసుంటే మార్గం ఉంటుంది అని, పేదవాడి కళ్లలో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురు అయినా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. కచ్చితంగా ఇచ్చిన మాట ప్రకారం రైతుని రాజును చేశాం అనీ, రుణమాఫీని సక్రమంగా అమలు చేశాం, రైతు బంధు ఇచ్చాం. వర్షాకాలంలో సన్నాలు కి బోనస్ ఇచ్చాం, యాసంగిలో కూడా ఇస్తాం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8 లక్షల 19 వేల కోట్ల రూపాయలకు మన ప్రభుత్వం ప్రతీ నెల రూ. 6500 కోట్లు అస్సలు, మిత్తి కడుతూ వస్తున్నాం అన్నారు. పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నాం అని, మొదటి విడతలో ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది అని, ఐటిడిఎ పరిధిలో ఉన్న నియోజకవర్గాల్లో కోటా కంటే ఎక్కువ ఇళ్లు కూడా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం చేసింది గోరంత చెప్పుకున్నది కొండంత అని మనం కొండంత చేసి గోరంత చెప్పుకుంటున్నాం అన్నారు. ఐ అండ్ పీఆర్ ద్వారా రూ. 1052 కోట్ల రూపాయలను అసత్యపు ప్రచారానికి గత బీఆర్ఎస్ పాలకులు అక్రమంగా వినియోగించుకున్నారు. పదిహేను, పదహారు నెలల నుంచి ఏ విధమైన పాలనను మన ప్రభుత్వం అందిస్తుందో రాబోయే మూడున్నర సంవత్సరాల్లో కూడా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు అదే విధమైన మంచి సుపరిపాలన అందిస్తారని మనవి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాచలం, వైరా ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, రాందాస్ నాయక్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ లు పాల్గొన్నారు.

# కాల్పుల విరమణకు మాత్రమే ఒప్పందం.. దానికి కాదు




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: భారత్ – పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దుల్లో కాల్పుల విరమణకు భారత్ – పాకిస్తాన్ అంగీకారానికి వచ్చాయని అన్నారు. పాక్‌తో కాల్పుల విరమణకు మాత్రమే తాము అంగీకరించామని.. ఉగ్రవాదంపై పోరులో ఎలాంటి మార్పు లేదని.. ఉగ్రవాదంపై భారత్ పోరు కొనసాగుతూనే ఉంటుందని కీలక ప్రకటన చేశారు. ఉగ్రవాదంపై భారత్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ అంతమొందించి తీరుతుందని తెలిపారు. ఈనెల 12వ తేదీన భారత్ – పాక్ మధ్య ప్రత్యక్ష చర్చలు ఉంటాయని.. ప్రత్యక్ష చర్చల తర్వాతే కాల్పుల విరమణపై ఇరు దేశాలు నిర్ణయం తీసుకుంటాయని అన్నారు. ముందుగా కాల్పుల విరమణకు పాకిస్తాన్ డీజీఎంవో ప్రతిపాదించారని.. ఆ తర్వాత చర్చలకు తాము అంగీకరించామని తెలిపారు. మరో అంశంపై కానీ, మరో ప్రదేశంలో కానీ చర్చించాలన్న నిర్ణయాలేమీ లేవని అన్నారు. అంతకుముందు భారత్– పాకిస్తాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. “అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారత్, పాక్ అంగీరించాయి. ఇరు దేశాలకు ధన్యవాదాలు” అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# అందంగా, ఆహ్లాదంగా మిస్‌వరల్డ్ పోటీలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: డార్విన్ జీవ పరిణామక్రమాన్ని అనుసరిస్తూ అంతర్జాతీయ మహిళా అందాల పోటీలు గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆహూతులు, వివిధ దేశాల నుంచి వచ్చిన కంటెస్టెంట్‌లు ఆ గీతం అయిపోయేవరకు గౌరవ సూచకంగా లేచి నిలబడ్డారు. కండ్లు చెదిరే విద్యుత్‌కాంతులు, లయబద్ధమైన సంగీతం మధ్య తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆ వేదికపై కళారూపాలను ప్రదర్శించారు. ఒగ్గుడోలు, లంబాడా, గుస్సాడి, కొమ్ము కోయ కళాకారులతో పాటు 250 మంది పేరిణి నృత్య కళాకారుల అభినయాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పోటీల్లో పాల్గొంటున్న వివిధ దేశాల మహిళా ప్రతినిధులు తమ దేశాల సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేస్తూ ర్యాంప్‌పైకి వచ్చారు. కరేబియన్ లాటిన్ అమెరికా, ఆఫ్రికా ఖండం నుంచి అంగోలా, యూరప్ ఖండం నుంచి అల్బేనియా దేశాలకు చెందిన పోటీదారులు తొలిమూడు వరుసల్లో ర్యాంప్‌పైకి వచ్చారు. అనంతరం ఇతర దేశాల పోటీదారులు ర్యాంప్‌పై తమదేశాలకు చెందిన ఆహార్యాలు, సంప్రదాయాలను గుర్తుచేస్తూ, ప్రదర్శనలు ఇచ్చారు. ప్రారంభవేడుకలకు ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. సభికులకు ఆభివందనం చేశారు. ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్ స్వాగతోపన్యాసం చేశారు. ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిష్టినా ఆతిధ్య రాష్ట్రం తెలంగాణకు అభినందనలు తెలిపారు. అంతకుముందు సరిహద్దుల్లో దేశంకోసం పోరాడుతున్న సైనికుల ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు. ప్రపంచ శాంతి,ఐక్యతకు ఈ పోటీలు దోహదం చేస్తాయని తెలిపారు.అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి 72వ మిస్ వరల్డ్ పోటీలను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లే, మిస్ వరల్డ్ క్రిష్టినా, తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు వేదికపై ఆశీనులయ్యారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కుటుంబసభ్యులతో ఈ వేడుకను వీక్షించేందుకు వచ్చారు. జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల కోసం వేదిక వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ర్యాంపు పైకి చివరగా మిస్ ఇండియా నందిని గుప్తా వచ్చారు ఆమెను చూడగానే సభికులు హర్షధ్వానాలు పలికారు. మిస్ నేపాలీ కాంటెస్టెంట్ చీరకట్టుతో ర్యాంప్‌పైకి రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 110 దేశాలకు చెందిన కంటెస్టెంట్లు తమ దేశాల జాతీయ పతాకాలతోఒకేసారి వేదికపైకి వచ్చారు. మిస్ ఇండియా నందిని గుప్తా త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి, చివరిగా వేదికపైకి వచ్చారు. అత్యంత వైభవోపేతంగా, ఆహ్లాద వాతావరణంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఆదివారం నుంచి వేర్వేరు వేదికలపై కంటెస్టెంట్లు పోటీల్లో పాల్గొంటారు. మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్న స్టేడియం వద్ద పోలీసులు మూడంచల భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆ మార్గంలో ట్రాఫిక్‌ను దారిమళ్ళించారు.

# చికిత్సతోనే లూపస్‌కు చెక్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మే10 . దేశంలో చాలామందిని ప్రభావితం చేస్తున్న సిస్టమెటిక్ లూపస్ ఎరిథమటోసస్ (ఎస్.ఎల్.ఈ) వ్యాధి విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని కిమ్స్ వైద్య నిపుణులు సూచించారు. సరైన సమయానికి చికిత్స తీసుకుంటే దీని లక్షణాలన్నింటి నుంచి ఉపశమనం లభిస్తుందని, నిర్లక్ష్యం చేసినా, వైద్యుల వద్దకు వెళ్లడానికి ఆలస్యం చేసినా ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంటుందని తెలిపారు. అంతర్జాతీయ లూపస్ డే సందర్భంగా శనివారం కిమ్స్ ఆస్పత్రిలో లూపస్ వ్యాధితో పోరాడుతున్న వారితో వినూత్నంగా ర్యాంప్ వాక్ నిర్వహించారు. సుమారు 40మంది యోధులు ర్యాంప్ వాక్ చేసి, తమ ఆత్మవిశ్వాసాన్ని, వ్యాధిని జయించగలమన్న నమ్మకాన్ని ప్రదర్శించారు. ఆసియాలో ర్యాంప్ వాక్ నిర్వహించడం ఇది నాలుగోసారి. లూపస్ ఉందని చెప్పుకోవడానికే ఒకప్పుడు చాలా ఇబ్బంది పడేవారు. దాన్నుంచి, ఇప్పుడు మహిళలు నేరుగా ఆస్పత్రికి వచ్చి.. ఇక్కడ ర్యాంపుపై మోడళ్లలా ర్యాంప్ వాక్ చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బీ భాస్కర్ రావు, అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా (ఏ.పీ.ఐ.) ప్రెసిడెంట్ డాక్టర్ జి.నర్సింహులు, గౌరవ అతిథులుగా ఇండియన్ రుమటాలజీ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ డి.రాజ్‌కిరణ్, రుమటాలజీ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ ఐ.రాజేంద్ర వరప్రసాద్ పాల్గొన్నారు.

గుర్తించడం ఎలా..?

విపరీతమైన నీరసం, అలసట, జ్వరం, బరువు తగ్గడం, శరీరంపై దద్దుర్లు, ఎండలో వెళ్లినప్పుడు ముఖంపై ఎర్రగా దద్దుర్లు రావడం, జుట్టు రాలడం, ఆర్థరైటిస్, మూత్రంలో ప్రొటీన్ పోవడం, మూత్రంలో రక్తం పడటం, త్వరగా మర్చిపోవడం, రక్తహీనత, తెల్ల రక్తకణాలు లేదా ప్లేట్‌లెట్లు తగ్గడం, తరచు గర్భస్రావాలు కావడం, లేదా తరచు నోట్లో పుళ్లు రావడం లక్షణాలుంటే లూపస్ అంటారు. ఇలాంటి లక్షణాలు కనిపించిన తొలిదశలోనే రుమటాలజిస్టును సంప్రదిస్తే దీన్ని పూర్తిగా నయం చేయగలం. ఆధునిక వైద్యవిధానాల్లో లూపస్ రోగులకు అత్యుత్తమ చికిత్స అందుబాటులో ఉంటోంది. మన దేశంలో 20వేల మంది వరకు రుమటాలజిస్టులు అవసరం ఉండగా, కేవలం 800 మంది మాత్రమే అందుబాటులో ఉండటం గమనార్హం.

మహిళల్లోనే ఎక్కువగా సోకుతోంది

మన దేశంలో లూపస్ తీవ్రత ఎక్కువగానే ఉన్నా, ఎంతమందికి వస్తోందన్న అధికారిక లెక్కలు లేవు. మా వద్దకు రోజూ సుమారు 80–90 మందిలో 20–25 మంది లూపస్ వ్యాధితో పోరాడేవారే ఉంటున్నారు. ప్రాంతాల వారీగా ఇది వేర్వేరుగా ఉంటోంది.పాశ్చాత్య దేశాల్లో ప్రతి లక్ష మందిలో20–150 మందికి ఇది ఉంటోంది. ఈ వ్యాధితో పోరాడుతున్న వారిలో90%మందిమహిళలే ఉండటంమరో బాధాకరమైన విషయం. సాధారణంగా 15–45 ఏళ్ల మధ్య వయసు (పునరుత్పత్తి దశ)లోనే ఇది వస్తుంది. వ్యాధి లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి.– డాక్టర్ శరత్ చంద్ర మౌళి, రుమటాలజీ విభాగం క్లినికల్ డైరెక్టర్, కిమ్స్

# యుద్ధం ఆగింది.. ఐపీఎల్‌కు లైన్ క్లియర్!



ఢిల్లీ: అమృత్ తెలంగాణ:దాయాదుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలతో వాయిదాపడ్డ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్).. ఇరుదేశాల కాల్పుల విరమణ ప్రకటనతో పునరుద్ధరణ దిశగా అడుగులు వేస్తున్నది. మే 8న ధర్మశాలలో పంజాబ్, ఢిల్లీ మ్యాచ్ అర్ధాంతరంగా రైద్దన తర్వాత.. సరిహద్దుల్లో యుద్ధ తీవ్రత నేపథ్యంలో బీసీసీఐ ఈ లీగ్‌ను వారం రోజుల పాటు వాయిదా వేసిన విషయం తెలిసిందే. అయితే తాజా పరిణామాలతో బీసీసీఐ మళ్లీ ఈ లీగ్‌ను పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నది. ఆటగాళ్ల భద్రత నేపథ్యంలో పలు ఫ్రాంచైజీలు ఇప్పటికే పలువురు ఆటగాళ్లను తమ దేశానికి పంపించాయని, ఇప్పట్లో ఈ లీగ్ జరగడం అనుమానమేనని వార్తలు వస్తుండగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ అనంతరం.. తాజా సీజన్‌ను జూన్ మొదటివారం లోపు పూర్తిచేయాలనే పట్టుదలతో బీసీసీఐ ఉన్నట్టు సమాచారం. ఈ మేరకు ఆదివారం బీసీసీఐ, ఐపీఎల్ పాలక మండలితో కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఇదే విషయమై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. ‘ప్రస్తుతానికి యుద్ధం ఆగింది. లీగ్ పునరుద్ధరణపై ఆదివారం బీసీసీఐ.. ఆఫీస్ బేరర్లు, అధికారులు, ఐపీఎల్ పాలకమండలి సభ్యులతో కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఆ సమావేశంలో సమీక్షించి తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది’ అని తెలిపారు. అన్నీ కుదిరితే వచ్చే శుక్రవారం (మే 16న) ఐపీఎల్ తిరిగి ప్రారంభమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

మూడు వేదికల్లో..!

సరిహద్దుల్లో ఏర్పడ్డ పరిస్థితుల నేపథ్యంలో లీగ్‌ను ఉత్తరాదిలో కాకుండా పూర్తిగా దక్షిణాదిలో నిర్వహించాలని బీసీసీఐ యోచిస్తున్నట్టు తెలుస్తున్నది. పాకిస్థాన్‌కు సరిహద్దు రాష్ట్రాల్లో ఉన్న అహ్మదాబాద్, జైపూర్, ధర్మశాల, చండీగఢ్‌లో కాకుండా దక్షిణాదిలోని హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో మ్యాచ్‌లను నిర్వహించడమే మంచిదని బీసీసీఐ భావిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి.

## భారత్ సైన్యం, ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ఆదిలాబాద్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ



అమృత్ తెలంగాణ అదిలాబాద్ : ఈ ర్యాలీలో ఎంపీ నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో పాటు విద్యార్థులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతపట్టుకుని భారత్ మాతాకి జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. స్థానిక వినాయక చౌక్ నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది. దీంతో పట్టణం త్రివర్ణ శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత్ దేశంలో అక్రమంగా నివసిస్తున్న వారిని వెంటనే వారి దేశాలకు తిరిగి పంపాలన్నారు. దేశ సరిహద్దులోని గ్రామాల్లో ప్రజలపై పాక్ ఆర్మీ దాడులు చేయడం హేయమైన చర్య అని, పాక్ దాడులకు భారత సైన్యం దీటైన జవాబు ఇచ్చిందన్నారు. ఉగ్ర మూకలను శాశ్వతంగా నిర్మూలించాలని ఆకాంక్షించారు.

## కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తా మహమ్మద్ ఇర్ఫాన్



స్వీట్ తినిపిస్తున్న కంది శ్రీనివాస్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో కాంగ్రెస్ మైనారిటీ లీడర్ మహమ్మద్ ఇర్ఫాన్ కంది శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు . కంది శ్రీనివాస రెడ్డి వారికీ శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. మహమ్మద్ ఇర్ఫాన్ గారు ఎల్లప్పుడు కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో పని చేస్తానని తెలిపారు.

## రక్తదానం చేసిన సింగిల్ విండో చైర్మన్

జక్రాన్ పల్లి :అమృత్ తెలంగాణ: మండలంలోని కొలిప్యాక్ సింగిల్ చైర్మన్ నాగుల శ్రీనివాస్, యువకులు శనివారం స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. చింతలూరు గ్రామానికి చెందిన నాగుల శ్రీనివాస్ జన్మదిన పురస్కరించుకుని ఆర్మూర్లోని ఆర్మూర్ వాలంటరీ బ్లడ్ బ్యాంకులో నాగుల శ్రీనివాస్, నాగుల సాయిరాం, పీసు స్నేహిత్ రెడ్డి తదితరులు రక్తదానం చేశారు.

## హజ్ యాత్రికులకులి ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు.



మైనారిటీ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ పట్టణంలోని ఈద్గా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని యాత్రకు వెళ్తున్న ముస్లీం సోదరులను పూలమాలలు నమాజ్‌రుమాళ్లతో సత్కరించారు. హజ్ యాత్రముస్లీం సమాజంలోఒక పవిత్రమైన ఘట్టమని అల్లాహ్ పిలుపుతో హజ్ వెళ్తున్న యాత్రీకుల ప్రయాణంసురక్షితంగా, సఫలంగా సాగాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు యాత్రికులు తమ కుటుంబ సభ్యలతో కలసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్‌రంజాని,నాయకులు ఎం.ఏషకీల్, ముజాహిద్దీన్ మొహమ్మద్ రఫీక్,షేక్ ఖలీం,అంజద్ ఖాన్,తోఫిక్,అస్బాత్ ఖాన్,యాత్రికుల కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మహిళ పై సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి, మహిళను లైగింక వేదింపులకు గురి చేసిన వ్యక్తి అరెస్ట్.

వ్యక్తిని విజిలెన్స్ కి పట్టించాడని కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మహిళను వేధింపులకు గురి చేసిన వ్యక్తి.

ఆదిలాబాద్ సైబర్ క్రైమ్ బృందం సహాయం తో, ఆదిలాబాద్ వన్ టౌన్ పట్టణ పోలీసు సిబ్బంది

పంజాబ్ నుండి ఆదిలాబాద్ కు తీసుకువచ్చి అరెస్ట్.

ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో విచారణ.

ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మహిళ బంధువులు పంజాబ్లో నివసిస్తున్నారు. కొన్ని అవసరాలు నిమిత్తం అమృత్సర్ కు చెందిన ఒక అసిస్టెంట్ ట్రెజరర్ మునీష్ కుమార్ అనే వ్యక్తిని సంప్రదించగా, అసిస్టెంట్ ట్రెజరర్ నిరాకరించిన కారణంగా అతనిని మహిళ తరపు బంధువులు విజిలెన్స్ అధికారులకు పట్టించడం జరిగింది. ఈ కారణంగా వారిపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా మునిష్ కుమార్ అనే నిందితుడు ఆదిలాబాద్ కు చెందిన మహిళపై ఫేక్ ఫేస్బుక్ ఐడి ని క్రియేట్ చేసి ఫేస్బుక్ నందు మహిళ యొక్క చిత్రాలను మార్ఫింగ్ చేసి, ఫేస్బుక్ నందు ఉంచి లైంగిక వేధింపులకు గురి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కారణంగా ఆదిలాబాద్ సైబర్ క్రైమ్ బృందం సహకారంతో, ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిందితున్ని గుర్తించి అమృత్సర్ నుండి ఆదిలాబాద్ కు తీసుకువచ్చి ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిందితుడు అసిస్టెంట్ ట్రెజరర్ మునిష్ కుమార్ పై Cr.no 41/2025 u/sec 75 BNS and sec 66D IT Act. తో కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. మహిళపై లైంగిక వేధింపులకు గురి చేసినందున నిందితున్ని పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు.

## బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోలి వినాయక చౌక్ లోని అమరుల స్తూపం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన




మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ భారత్, పాకిస్థాన్ నడుమ గత కొన్ని రోజులుగా జరుగుతున్న కాల్పుల విరమణ జరగడం పట్ల మాజీమంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న మాట్లాడుతూ.అమెరికా మధ్యవర్తిత్వం వహించి కాల్పుల విరమణ జరిగిన నేపథ్యంలో ఉగ్రవాదంపై కఠిన వైఖరి వహించాలని ఆయన పేర్కొన్నారు..... పెహల్గాం లో జరిగిన దాడులకు భారత్ దీటైన జవాబు ఇచ్చిందని, భారత సైన్యం యుద్ధ భూమిలో తన సత్తా చాటిందన్నారు... పోరులో అమరులైన వీర జవాన్ల త్యాగం చరిత్రలో నిలోచిపోతుందని అన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ 11.05.25.ఆదివారం. అనగా వినాయక చాక్ లోనీ మున్సిపాలిటీ వద్ద గల అమరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ప్రదర్శన శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందన్నారు... బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాసంఘులు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

## సమయపాలనా పాటిస్తూ క్రమశిక్షణ, నీతి నిజాయితితో విధులు నిర్వర్తించాలి..

జిల్లా పోలీస్ సిబ్బంది తో ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎస్పి డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.,







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ఈ రోజు ప్రత్యేకంగా blue colt మరియు పెట్రోల్ కార్ వారి డ్యూటి ల గురించి రివ్యూ నిర్వహించారు. బ్లూ కోల్ట్ మరియు పెట్రోల్ కార్ లో విధులు గర్వంగా నిర్వర్తించండి. ఈ ఉద్యోగాల్లో ఉన్నంత సమయం క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించమన్నారు. క్రమశిక్షణ తో సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని వివరించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ఏదైనా పిటిషన్ వస్తే వారిని ఎక్కువసేపు వెయిట్ చేయించకుండా వారి బాధలను తెలుసుకొని వారి దగ్గర నుండి సమాచారం తీసుకుని వారి ఫోన్ నెంబర్ ని కూడా తీసుకొని ఎస్ హెచ్ ఓ లేనియెడల వారిని తక్షణమే పంపాలని తెలీజేసారు.వచ్చిన ప్రతి పిర్యాడుదారులతో మర్యాదగా మాట్లాడటం ద్వారా చిన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే పిటిషన్ల ద్వారా ఇన్ఫర్మేషన్ సిస్టం ను డెవలప్ చేసుకోవాలని తెలియజేసారు. డ్యూటీ లో ప్రతిభ కనపర్చిన వారికి రివార్డులు కొరకు అప్లికేషన్ పంపమని చెప్పారు. నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ప్రతి మాటలోనూ ప్రతి పనిలోనూ ప్రతి అడుగులోను మన పోలీస్ సిబ్బంది చూపించాలి అని అన్నారు అసాంఘిక ,చట్ట వ్యతిరేక పనులు చేసే వారిపైన చట్ట పరమైన మరియు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రజలతో మరియు గ్రామ పెద్దమనుసులతో దగ్గరయ్యి గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించాలని సూచించారు. పెట్రోలింగ్ రాత్రిపూట ఎక్కువగా చేస్తూ దొంగతనాలు జరుగకుండా చూడాలన్నారు. పాత నేరస్తులను యొక్క పనులపై ఒక కంట కనిపెడుతూ ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ చేపట్టి సోమవారం.వారితల్లిదండ్రులకుమరియు వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పి అవినాష్ కుమార్ ఐపిఎస్, ఏఎస్పి రాజేష్ మీన ఐపిఎస్, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు అందరూ ఇన్స్పెక్టర్లు , ఆర్ఐ లు, ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు,ఐటీ, డి.సి.ఆర్.బీ, మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మైనర్లకు వాహనాలు ఇస్తున్నారా, తల్లిదండ్రులు జర జాగ్రత్త.

ఇద్దరు వేర్వేరు మైనర్ కొడుకులకు వాహనాలు ఇచ్చిన తండ్రులపై కేసులు నమోదు.

మొదటిసారి కౌన్సిలింగ్ చేసి విడిచిపెట్టిన తర్వాత మళ్లీ నిర్లక్ష్యంగా నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తాం. ఆదిలాబాద్ టూ టౌన్ లో ఒక కేసు, ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.

మైనర్ లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులను నమోదు చేస్తాం.

మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారు లేదా ప్రమాదాలను గురి చేస్తున్నారు.

ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.




అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : గతవారం జిల్లా వ్యాప్తంగా 295 మైనర్ లు నడిపిన వాహనాలను వారం రోజులపాటు తాత్కాలికంగా జప్తు చేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందజేసిన తర్వాత నిన్న రాత్రి ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు మరియు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఇద్దరు మైనర్లకు వాహనాలు ఇచ్చిన తండ్రులపై వేరువేరుగా రెండు కేసులు నమోదు చేయబడ్డాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వివరాలలో ఆదిలాబాద్ టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు 17 సంవత్సరాల మైనర్ యువకునికి తండ్రి వేణుగోపాల్ పై ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో 125 బిఎన్ఎస్ సెక్షన్ ప్రకారం క్రైమ్ నెంబర్ 224/25 తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు నర్సయ్య, తన కొడుకు 12 సంవత్సరాల వ్యక్తికి వాహనాన్ని ఇచ్చి నందున పొచ్చర గ్రామం వద్ద వాహనాన్ని సీజ్ చేసి ఇచ్చిన తండ్రి నరసయ్య పై 125 బి ఎన్ ఎస్ సెక్షన్ ప్రకారం క్రైమ్ నెంబర్ 138/25తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిర్లక్ష్యం వహించిన, నిబంధన అతిక్రమించి మైనర్లకు వాహనాలను ఇచ్చి న తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అదేవిధంగా ప్రమాదాలకు గురి చేస్తున్నారని విషయాన్ని గమనించి తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా ఉండాలని సూచించారు. మైనర్లు అర్హత వచ్చేంతవరకు ఆగి వాహన లైసెన్స్ ను పొందిన తర్వాత వాహనాలు నడపాలని లేనియెడల తల్లిదండ్రులపై అనవసరంగా కేసులు నమోదు అవుతున్నాయి అనే విషయాన్ని గ్రహించాలని సూచించారు.

## ముగిసిన పాలిసెట్ ఉచిత శిక్షణ తరగతులు

సిరిసిల్ల టౌన్ :అమృత్ తెలంగాణ: సిరిసిల్ల పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలిసెట్ ఉచిత శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ముగింపు సమావేశంలో పోపా సభ్యులు మాట్లాడారు. పోపా అందించిన ఉచిత పాలిసెట్ శిక్షణ పొందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. వేసవి సెలవుల్లో విద్యా దానానికి తమ సమయాన్ని కేటాయించిన ఫ్యాకల్టీలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పోపా ఉపాధ్యక్షులు మామిడాల భూపతి, గెంట్యాల భూమేష్, ఎంఈవో దూస రఘుపతి, రాష్ట్ర టెక్స్టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ గాజుల ప్రతాప్,దాసరి నాగేశ్వర్, బైరి రవీందర్, శ్రీపతి శ్రీనివాస్, కృష్ణ సాయి, బండారి శ్రీనివాస్ అంజనేయులు, మచ్చ ఆనంద్, ఆంకారపు జ్ఞానోభా, కోడం శ్రీనివాస్, మోర దామోదర్, కారంపూరీ రాజేశం, కోడం రాంప్రసాద్, చేరాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత వైద్య శిబిరం..

సిరిసిల్ల టౌన్ :కరీంనగర్ మెడి కవర్ ఆస్పత్రి, బిగ్ టీవీ ఆధ్వర్యంలో సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో కలిపి దాదాపు 150 మందికి బిపి, షుగర్, సిబిపి, ఈసీజీ, టూడి ఎకో తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి వైద్యులు లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ,మార్కెటింగ్ మేనేజర్ కోటకర్ణాకర్ లక్ష్మీ రాజం,శ్రీకాంత్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్, ప్రెస్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా minor డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్..

## జిల్లాలో మొత్తం మైనర్లు వారి తల్లిదండ్రులు కలుపుకొని 107 మంది కి కౌన్సిలింగ్ ... జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.











అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ రోజు రోడ్డు ప్రమాదాల నియంత్రణ లో బాగంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరుగులో minor డ్రైవింగ్ లపై తనిఖీలు నిర్వహించటం జరిగింది. అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో 70 minor డ్రైవింగ్ కేసులు నమోదు, 70 వాహనాలు మరియు మైనర్లు వారి తల్లిదండ్రులు కలుపుకొని 107 మందికి అవినాష్ కుమార్ ఐపిఎస్ , ఏ.ఎస్పీ భైంసా మరియు రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఎస్పీ నిర్మల్ స్వయంగా కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. మోటార్ వాహన చట్ట ప్రకారం వాహన యజమాని బాధ్యత వహించాలి, తల్లి దండ్రులు ఇట్టి విషయం గ్రహించాలి. ఇట్టి తనిఖీల్లో అవినాష్ కుమార్ ఐపిఎస్ , ఏ.ఎస్పీ భైంసా మరియు రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఎస్పీ నిర్మల్, అన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు, ప్రొబేషనరీ ఎస్ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పెళ్లికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : పెళ్లికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశిర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారి వెంట మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి వేముల

నాగరాజుకాంగ్రెస్ సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి,అట్ల గోవర్ధన్ రెడ్డి, రహీమ్ ఖాన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కూలీ పెంచాలి..

సిరిసిల్ల టౌన్: అమృత్ తెలంగాణ: ప్రభుత్వ ఉత్పత్తి చేయిస్తున్న మహిళా సంఘాల చీరలకు సంబంధించి వార్పిన్ కార్మికులకు కూలీ పెంచి నిర్ణయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో చేపట్టిన వార్పిన్ కార్మికుల సమ్మె 6 రోజుకి చేరింది. సమ్మె లో భాగంగా కార్మికులు సిఐటియు కార్యాలయం నుండి సిరిసిల్ల పాత బస్టాండ్ లోని నేతన్న చౌక్ వరకు బైక్ ర్యాలీ చేపట్టి నిరసన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ చీరలకు మీటర్ వస్త్రానికి రెండు రూపాయలు పెంచినా కూడా యజమానులు కార్మికులకు కూలి పెంచకుండా నిర్లక్ష్య దోరిణి వహిస్తున్నారని



మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులతోని వెంటనే చర్చలు జరిపించి వార్పిన్ , కార్మికులకు పనికి తగిన విధంగా కూలి నిర్ణయించలన్నారు. లేని యెడల సమస్య పరిష్కరించే వరకు పోరాడుతామని హెచ్చరించారు. అనంతరం నేతన్న విగ్రహనికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వార్పిన్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఉడుత రవి , యూనియన్ నాయకులు మచ్చ వేణు , బూట్ల వెంకటేశ్వర్లు , ఐరేని ప్రవీణ్ , సామల నర్సయ్య , శ్రీకాంత్ , రమేష్ , మధు , శంకర్ , సదానందం , దేవయ్య , రవి, శ్రీనివాస్ , రాజు , శేఖర్ , సతీష్ , నర్సయ్య , తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ కావడం.. ఓ గొప్ప వరం

కంఠేశ్వర్ : అమృత్ తెలంగాణ: అమ్మ కావడం ఓ గొప్ప వరం అని ప్రసిద్ధ ఫెర్టిలిటీ నిపుణురాలు డాక్టర్ కిరణ మదర్స్ డే ను పురస్కరించుకొని నవ తెలంగాణతో తెలిపారు. తల్లి ఈ పదం మన హృదయంలో ఏదో తెలియని వెదుకులాటను, ఓ ప్రేమను, ఓ రక్షణను, ఓ భద్రతను తెస్తుంది. ఈ ప్రపంచంలో మాతృత్వం మించిన బంధం లేదు. మాతృదినోత్సవం అనేది ఈ పవిత్రమైన బంధాన్ని స్మరించుకునే ప్రత్యేకమైన రోజు. నన్ను అడిగితే ప్రతి రోజు మాతృదినోత్సవం. తల్లి అనే ఈ ఒక్క పదంలో బ్రహ్మాండమైన ప్రేమ దాగుంది. తల్లి మన తొలి గురువు, తొలి వైద్యురాలు, తొలి స్నేహితురాలు. ఫెర్టిలిటీ స్పెషలిస్ట్‌గా నా ప్రయాణం ప్రారంభమయ్యే ముందునుంచే, నన్ను నిస్వార్థంగా సేవ చేసే మార్గంలో నడిపించినది నా తల్లే. తల్లి అయ్యే కలతో ఎంతో మంది మహిళలు నా దగ్గరకు చికిత్స కోసం వస్తారు. ప్రతి మెరుగైన వైద్యం వెనక వారి ఆశలు, కన్నీళ్లు, కలలు ఉంటాయి. మాతృత్వం పొందాలనే ఆశలో ఎదురయ్యే ప్రతి అడ్డంకిని అధిగమించడమే నా సదా లక్ష్యం. ఈ మాతృదినోత్సవం సందర్భంగా.. తల్లయిన ప్రతి మహిళకు నా శత కోటి వందనాలు. ఇంకా తల్లి అవ్వాలని ఎదురు చూస్తున్న ప్రతి మహిళకు నా ప్రేరణ, నా ఆశీర్వాదం. మాతృత్వం ఈ ప్రపంచానికి వెలుగుకిరణం. ఈ మాతృదినోత్సవం సందర్భంగా మనం ఒక్కసారి ఆ తల్లిని స్మరించుకుందాం.. ఆ ప్రేమను గౌరవించుకుందాం..ఆ బంధాన్ని సెలబ్రేట్ చేద్దాం. తల్లి అంటే ప్రేమ, తల్లి అంటే జీవితం. అమ్మలందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నా చిన్ననాటి సమయంలో తల్లి మంజుల బాయి ప్రభుత్వ ఉద్యోగినిగా పనిచేసి రిటైర్ అయ్యారని, చిన్ననాటి నుండి



తను చెప్పిన మాటలు వింటూ పెరగాలని తెలిపారు. అమ్మ తన కోసం ఏమీ ఆశించదు. తన బిడ్డలకు కావాల్సినవన్నీ ఇచ్చి తన సంతోషాలను తన బిడ్డలలో చూసుకుంటుంది అమ్మ. అలాంటి అమ్మే మంజుల బాయి. మంజుల బాయి కేవలం చదువు మీదనే దృష్టి పెట్టే విధంగా కాక, అన్ని రకాలుగా ప్రోత్సహించింది. మంజులబాయి భర్త ఆర్మీ ఉద్యోగంలో ఉన్నప్పటికీ పిల్లలందరినీ చదివించింది మా అమ్మ. నేను మంచిగా చదివి వైద్యురాలిగా ఎదిగి వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ కిరణ తెలిపారు. నా భవిష్యత్తు కోసం అమ్మ పడిన కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోలేను అని నవతెలంగాణతో తెలియజేశారు.

# జన నాయకుడికి పదవి పగ్గాలు అందించాలి..

భీంగల్.అమృత్ తెలంగాణ:భీంగల్ మండలం పురాణీపేట్ గ్రామానికి చెందిన బడుగు బలహీనవర్గాల యువ నాయకుడు, ఆపద వచ్చిన వెంటనే స్పందించి తగిన న్యాయం చేసే మంచి మనసున్న జన నాయకుడు దైడి సురేష్. ఫార్మసీ ఉన్నత విద్య అభ్యసించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అందరిని కలుపుకొని పోయే స్నేహ స్వభావం కలిగిన వ్యక్తి. సామాజిక బాధ్యత గుర్తెరిగి మీడియా ప్రతినిధిగా సమాజంలో అందరితో సోదరా భావంతో ఉంటూ సన్నిహితంగా కలుపుగోలుతనంతో జన సమేతంగా ఉంటూ ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా మీడియా పరంగా, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరేవేయుటంలో ముందంజలో నిలుస్తాడు. ఇంతకుముందు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్ శివన్నోళ్ల శివకుమార్, మల్లెల గణేష్ నేతృత్వంలో కలిసి పనిచేశాడు. స్థానిక సంస్థల ఎన్నికలు అయిన ఎంపిటిసి, జడ్పీటిసి, సర్పంచ్ అభ్యర్థులు గెలవడానికి ప్రచారంలో ముందుండి గెలిపించాడు. ప్రభుత్వ కార్పొరేషన్ ద్వారా అందించిన



పథకాలు విద్యార్థులకు, నిరుపేదలకు, యువకులకు నిరుద్యోగులకు తన వంతుగా సహాయం అందే విధంగా కృషి చేశాడు. పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పరీక్షల అట్టలు, ఉచిత బియ్యం పంపిణీ తన సొంత ఖర్చులతో వితరణ చేశాడు. కరోనా మహమ్మరి సంభవించినప్పుడు 2020-2021 సునీల్ యువసేన భీంగల్ మండలం ఇంఛార్జి గా కొనసాగి అన్ని గ్రామాల్లో క్వారంటైన్ ఉన్న ఇళ్లల్లో కరోనా పాజిటివ్ ఉన్న ప్రతి వ్యక్తి ఇంటికి 14 రోజులకు సరిపడే నిత్యావసర సరుకులు పంపిణీ చేసి అందరికీ ధైర్యం చెబుతూ చురుగ్గా పాల్గొన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు తోచినంత ఆర్థిక సహాయం చేస్తూ, సొంత ఇంటి బియ్యం సైతం అందించి ఆపదలో ఉన్నవారిని ఆదుకున్న వితరణశీలి. ఏ పదవి లేకుండా ఏమీ ఆలోచించకుండా నిస్వార్థంగా పనిచేసిన దైడి సురేష్ ను పార్టీ గుర్తించి భీంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇస్తే బాగుంటుందని మండలంలోని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అంతేకాదు మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని కార్యకర్తలు కూడా అనుకుంటున్నారు.

# ఆర్టిజన్ ఉద్యోగులకు జేజేలు..

కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: సిఐటియు టీజీ యూ ఈ ఈ యు యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేసి విజయం సాధించుకున్న ఆర్టిజన్ ఉద్యోగులకు జై జైలు అని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రారెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న విద్యుత్ భవనంలో ఎస్ ఈ రవీందర్ కి సిఐటియు జిల్లా కమిటీ నుండి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఎస్ ఈ టీజీ ఎన్ పీడీసీఎల్ నిజాంబాద్ కి ఈ నెల ఐదో తారీకు రోజు కలిసి ఆర్టిజన్ ఉద్యోగుల పని భారం తగ్గించాలని 8 గంటల పని కల్పించాలని కోరడం జరిగింది. స్పందించి ఎనిమిది గంటల పని దినం కల్పిస్తూ సర్కులర్ రిలీజ్ చేయడం జరిగింది .వారికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నిజామాబాద్ జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అదేవిధంగా అన్ని డివిజన్ సబ్ డివిజన్ సెక్షన్లలో ఈ సర్కులర్ను అమలు చేయాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, గంగాధర్, మురళి, మహేష్, రాజు, రవీందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రరేడ్డి మాట్లాడుతూ..యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నిజాంబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఈ ని కలిసి ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలపై చర్చించడం జరిగింది. విద్యుత్ సంస్థలో పనిచెస్తూనా కార్మికుల సమస్యలపై నిజాంబాద్ సర్కిల్ ఎస్ ఈ ని కలిసి విద్యుత్ సంస్థలో పనిచేసినటువంటి కార్మికులపై పనిభారం తగ్గించాలని సబ్ స్టేషన్ లో ఖాళీగా ఉన్న ఆపరేటర్ పోస్టులు భర్తీ చేయాలని కార్మికులు లేక ఒకొ సబ్ స్టేషన్ లో ఇద్దరు డ్యూటీ చేసే పరిస్థితి ఉందని




ఇంకొకరిని డ్యూటీకి అడ్జస్ట్ చేయాలని ప్రతి సబ్ స్టేషన్ లో ముగ్గురు డ్యూటీ చేసే విధంగా తాత్కాలికంగా నైనా ఇతర ఉద్యోగులతోనైనా పని చేయించాలని కోరడం జరిగింది ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని మరియు కార్మికులకు రావాల్సిన పేయిడ్ హాలిడేసు కూడా అధికారులు ఇవ్వడం లేదని వాటిని వెంటనే పరిష్కరించాలని శనివారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నిజాంబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఈ ని ని కలిసి చర్చించడం జరిగింది. వారు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కారం చేస్తారని హామీ ఇచ్చారు.లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, ప్రభాకర్, మురళి, థామస్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్న ప్రయివేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి ..

కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంపు పేరుతో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు సమ్మర్ క్యాంప్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసపూరిత మాటలతో నమ్మించి తరగతులు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవటం లేదని అన్నారు.అలాగే ఒకప్పుడు వేసవి సెలవుల్లో ఆహ్లాదకరమైన వాతావరణం లో విద్యార్థులు క్రీడలు, ఇతర నైపుణ్యాలు




నేర్చుకునే వారు కానీ నేడు ఈ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను ఒక పరిశ్రమలో తయ్యారు అయ్యే ఒక వస్తువుగా చూస్తూ, విద్యార్థులపై ర్యాంక్ లు , మార్కులు అని మానసిక ఒత్తిడికి గురి చెయ్యటం వలన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న , ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల ఆగడాలకు అడ్డు ,అదుపు లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి సమ్మర్ క్యాంప్ పేరుతో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు లేని యెడల సమ్మర్ క్యాంప్ పేరుతో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర సహాయ కార్యదర్శి శివ,సంతోష్, సాయి ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ప్రారంభం..

కమ్మర్ పల్లి: అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి విడిదిలో భాగంగా పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ ను మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య శనివారం ప్రారంభించారు.సుమారు 90 మంది విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొన్నారు. వీరికి యోగ, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్ ల పైన అవగాహనా, ప్రాక్టీస్ చేయించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సమ్మర్ క్యాంప్ కు హాజరైన పిల్లలకు అల్పాహారం (స్నాక్స్) అందించారు.ఈ సందర్భంగా కోర్స్ కో ఆర్డినేటర్, మండల విద్యాధికారి ఆంధ్రయ్య మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సమ్మర్ క్యాంపు ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు ఆయన రిబ్బన్ కట్ చేసి సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న, సీనియర్ ఉ




పాధ్యాయులు లక్ష్మీ నర్సయ్య, వాలంటీర్లు నరేష్, కే.మనీష, వై.సరస్వతి, పిల్లల తల్లి దండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సువర్ణావకాశం



బొండపల్లి, రామభద్రపురం అమృత్ తెలంగాణ: ప్రతీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఇ పార్కును ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం నియోజకవర్గ పరిధిలోని బొండపల్లి మండలం కొండకిండాం గ్రామంలో సుమారు 57.49 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఇ పార్కుకు, రామభద్రపురం మండల పరిధిలోని కొట్టక్కి గ్రామం వద్ద రూ.7కోట్లతో మంజూరైన ఎంఎస్ఎంకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన అధ్యక్షతన సభలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఇదొక సువర్ణావకాశమని పేర్కొన్నారు. పరిశ్రమకు అవసరమైన స్థలాన్ని అందించడంతోపాటు సబ్సిడీలు, బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ అవకాశాలు, ఇతర రాయితీలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగానే ఉద్యోగాలు లభిస్తాయని, వలసలను అరికట్టవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ పార్కుల్లో 24 గంటల విద్యుత్, రోడ్ల సౌకర్యం, మంచినీటి సౌకర్యంతోపాటు ట్రైనింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఈ పార్కుల్లో ఉత్పత్తులు బయటకు తీసుకువెళ్లి రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు రాష్ట్రాభివృద్ధిలో కీలక పరిణామమని పేర్కొన్నారు. ఈ పార్కులో తొలిదశలో అభివద్ధి చేయనున్న 25 ఎకరాల్లో సుమారు 180 ప్లాట్లు రూపొందిస్తామని, వీటి ద్వారా దాదాపు 90 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. వీటివల్ల ప్రత్యక్షంగా 1000 మందికి, పరోక్షంగా మరో 200 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు వీలైనంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రామభద్రపురంలో కూరగాయల మార్కెట్ ఎంతో ప్రసిద్ధి చెందిందని, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసి దళారీ వ్యవస్థ లేకుండా రైతులకు మెరుగైన ధరలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ వచ్చే మూడేళ్లలో ఈ పార్కులన్నీ అభివృద్ధి చెందుతాయన్నారు.

కార్యక్రమంల రాష్ట్ర ఎంఎస్ఎంఇ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శివశంకరప్రసాద్,

డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ ఎఎంసి ఛైర్మన్ పివివి గోపాలరాజు, కూటమి పార్టీల నాయకులు కొండపల్లి కొండలరావు, రెడ్డి పావని, ఎం.సురేష్, దుర్గాప్రసాద్, ఎం.పార్వతి మాట్లాడారు. ఎపిఐఐసి జెడ్ఎం మురళీమోహన్, ఆర్‌డిఓ డి.కీర్తి, తాహశీల్దార్ డి.రాజేశ్వర్రావు, ఎంపిడిఓ కె.తులసీనాథ్ తదితర అధికారులు, సర్పంచ్ ఆదిలక్ష్మి, శ్రీదేవి తదితర నాయకులు పాల్గొన్నారు. బొబ్బిలిలో కూటమి నాయకులు బాబు,

గిరడ అప్పలస్వామి, మరిశర్ల రామారావు, మహ్రాపు సురేష్, మడక తిరుపతిరావు, చింతల రామకృష్ణ,

కర్రోతు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో 20న నిరసన ప్రదర్శనలు

శ్రీకాకుళం అమృత్ తెలంగాణ: లేబర్ కోడ్లు రద్దు, తదితర డిమాండ్‌తో ఈనెల 20న నిర్వహించనున్న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని జిల్లాలోని కార్మిక, రైతు సంఘాలు పిలుపు నిచ్చాయి. శనివారం నగరంలోని క్రాంతి భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా, రైతు సంఘాల, ట్రేడ్ యూనియన్ల జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ పంటల మద్దతు ధరల చట్టం తీసుకురావాలన్నారు. రైతుల రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలన్నారు. రైతులకు పెట్టబడి సాయంగా రూ.20 వేలు తక్షణమే చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబరు కోడ్లు రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు అమలు వల్ల కార్మికవర్గ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్నారు. వెట్టిచాకిరీ, బానిస విధానాన్ని కార్మికుల నెత్తిన రుద్దే చర్యలు సరికాదన్నారు. కార్మికవర్గం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశవ్యాప్త సమ్మెతో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. ప్రభుత్వానికి ఒక కనువిప్పు కలిగేలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇండో అమెరికన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంటును తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ ద్వారా రెండు వందల రోజుల పని దినాలతో పాటు, రోజువారి కూలీ రూ.600కు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఉపసంహరించి సెకీ, యాక్సిస్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. నూతన మార్కెట్ పాలసీని రద్దు చేయకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల వృత్తిదారుల హక్కులు కాపాడాలన్నారు.

# పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చొద్దు



విజయనగరంఅమృత్ తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చవద్దని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.ఈశ్వరరావు, గౌరవాధ్యక్షులు సదాశివరావు అన్నారు. ఎపిటిఎఫ్ 1938 జిల్లా కార్యనిర్వాహక సమితి సమావేశం శనివారం స్థానిక కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బి.బలరాం నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం తో పాటు తెలుగు మీడియం కొనసాగించాలని, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రాథమిక పాఠశాలలో 1: 20 ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాలల్లో 1:45 ఉండాలని,ప్రాథమికోన్నత పాఠశాలను కొనసాగించాలన్నారు. సర్ ప్లస్ స్కూల్ అసిస్టెంట్లను ప్రాథమిక పాఠశాలకు కేటాయించడం శాస్త్రీయం కాదని అన్నారు. ఎస్‌జిటిలకు ఉద్యోగోన్నతులు కల్పించి

ప్రాథమిక పాఠశాలల హెచ్ఎలుగా నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి పైడ్రాజు, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ ఆర్.కృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.మధుసూదన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్‌విఎస్ఎన్ మూర్తి జిల్లా కార్యదర్శి వి.అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



సాలూరు అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ముగ్గురు వ్యక్తులకు మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు, స్త్రీ, శిశుసంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి చేతుల మీదుగా ముగ్గురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సాలూరు పట్టణానికి చెందిన రాపాక సూర్యకుమారికి రూ.35,569, తాళ్లాడ సుభద్రమ్మకు రూ.65,931, మండలంలోని నిహాల్‌కు చెందిన రూ.1,03,404 చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. కష్టకాలంలో ఆదుకున్న మంత్రి సంధ్యారాణికి,

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు, మండల అధ్యక్షులు ఆమదాల పరమేశు , కౌన్సిలర్ హర్షవర్ధన్, మండల నాయకులు గూడేపు యుంగధర్, నాయకులు పాల్గొన్నారు.


# ఉత్సాహంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

విజయనగరం అమృత్ తెలంగాణ: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మొత్తం 16 క్రీడా అంశాల్లో శిక్షణ శిబిరాలు జిల్లాలో 50చోట్ల నడుస్తున్నాయి. నెల రోజుల పాటు జరిగే క్రీడా శిక్షణా శిబిరాలకు విద్యార్థులు అధికసంఖ్యలో హాజరవుతున్నారు. బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, కరాటే, తైక్వాండో, బాక్సింగ్, ఆర్చరీ, అథ్లెటిక్స్, హాకీ, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలకు శిక్షణ ఇస్తున్నారు. ఈనెల 1వ తేదీ నుంచి ప్రారంభమైన

శిక్షణ శిబిరాలకు రోజు రోజుకు వచ్చే విద్యార్థులు సంఖ్య పెరుగుతోంది. వందల సంఖ్యలో విద్యార్థులు హాజరవుతున్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు మెటీరియల్ కోసం రూ.7వేలు, శిక్షకుడికి రూ.2000 వేలు గౌరవ వేతనం కింద మంజూరు చేశారు. ఈ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో మానసిక, శారీరక ధారుడ్యం ఎంతగానో వృద్ధి చెందుతాయి. వీటితో పాటు నాణ్యమైన క్రీడాకారులు తయారు కావడానికి ఉపయోగ పడనున్నాయి. వేసవి శిక్షణ శిబిరాలకు మంచి స్పందన వస్తుందని,విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో హాజరవు తున్నారు అని డిఎస్‌డిఒ వెంకటేశ్వరరావు తెలిపారు




# బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక



సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుధ్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్దాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

# 'సింగిల్స్'తో హాట్ లేడీ ఇక ట్రాక్‌లోకి వచ్చేసినట్టేనా?



డబుష్మాష్ వీడియోలతో నెట్టింట పాపులర్ అయిన ఢిల్లీ భామ కేతికశర్మ. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్‌గా మంచి క్రేజ్‌ని సొంతం చేసుకున్న కేతిక వెర్సటైల్ డైరెక్టర్ పూరి దృష్టిని ఆకర్షించి తొలి అవకాశాన్ని దక్కించుకుంది. పూరి తనయుడు ఆకాష్ పూరి హీరోగా నటించిన రొమాంటిక్ మూవీతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. కానీ తొలి మూవీతో హాట్ బేబీగా గుర్తింపుని తెచ్చుకుందే కానీ హిట్‌ని మాత్రం దక్కించుకోలేకపోయింది. హాటీగా పూర్తి ఎఫర్ట్ పెట్టినా కథ, కథనాలు ఆకట్టుకోలేకపోవడంతో కేతికకు తొలి అడుగులోనే పరాభవం ఎదురైంది. ఆ తరువాత నాగశౌర్యతో చేసిన లక్ష్య, వైష్ణవ్ తేజ్‌తో చేసిన రంగ రంగ వైభవంగ కూడా అదే కోలలో చేరి కేతికని తవ్రంగా నిరాశకు గురి చేసింది. పవర్‌స్టార్‌తో కలిసి సాయిధరమ్ తేజ్ చేసినబ్రో కూడా కేతిక కెరీర్‌ని ట్రాక్‌లో పెట్టలేకపోయింది. అయితే ఇటీవల నితిన్ నటించిన రాబిన్ హుడ్ లో అదిదా సర్‌ప్రైజ్ అంటూ ఐటమ్ నంబర్‌లో హీటెక్కించింది. శేఖర్ మాస్టర్ వివాదాస్పద స్టెప్పులతో వార్తల్లో నిలిచింది. సినిమా హిట్ కాకపోయినా కేతికని మాత్రం వార్తల్లో నిలిపేలా చేసింది. అయితే కేతిక ఐటమ్ నంబర్లకే పరిమితమా? హీరోయిన్‌గా సక్సెస్‌ని దక్కించుకోలేదా? అనే కామెంట్‌లు వినిపించాయి. ఎంతగా ప్రయత్నించినా తనకు కమర్షియల్ విజయం లభించకపోవడంతో కేతిక కూడా కొంత నిరుత్సాహానికి గురైంది. అయితే తాజాగా శ్రీవిష్ణుతో కలిసి చేసిన సింగిల్ రీసెంట్‌గా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హీట్ సమ్మర్‌లో కూల్‌హిట్‌గా నిలిచి శ్రీవిష్ణుతో పాటు కేతికకు, లవ్ టుడే ఫేమ్ ఇవానకు మంచి విజయాన్ని అందించింది. చాలా రోజుల తరువాత కేతిక శర్మకు సింగిల్ తో సక్సెస్ లభించింది. దీంతో హాట్ లేడీగా పేరు తెచ్చుకున్న కేతిక ఇక ట్రాక్‌లోకి వచ్చేసినట్టేనా? అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న సింగిల్ వసూళ్ల పరంగానూ మంచి ఫిగర్లని నమోదు చేస్తుండటంతో ఇక కేతిక కెరీర్ టర్న్ అయినట్టేనని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. ఈ మూవీ తరువాత కేతిక తమిళ డైరెక్టర్ రాజేష్ ఎం.సెల్వ డైరెక్షన్‌లో ఓ మూవీ చేస్తోంది. ఇది కూడా హిట్ అనిపించుకుంటే తెలుగులో కేతికకు ఇక తిరుగుండదన్నమాటే.

# 200 కోట్ల బడ్జెట్ తో దేవరకొండ సినిమా!

ఈ నేపథ్యంలో ఈ సినిమా కోసం మైత్రీ మూవీ మేకర్స్ 200 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు నిర్మాణ వర్గాల నుంచి తెలిసింది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఓ చిత్రం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. 'కింగ్ డమ్' రిలీజ్ అనంతరం విజయ్ ఈ సినిమానే పట్టాలెక్కిం చనున్నాడు. బ్రిటీష్ కాలం నేపథ్యంలో సాగే స్టోరీ ఇది. 1854-1878 మధ్య జరిగిన చారిత్రాత్మక సంఘట నలు ఆధారంగా రూపొందిస్తున్నారు. భారీ కాన్వాస్ పై పిరియాడిక్ చిత్రంగా రూపొందనుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. కొన్నాళ్లుగా రాహుల్ ఇదే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విజయ్ ధ్యాన ముద్రలో ఉన్న పోస్టర్ ను కూడా రిలీజ్ చేసారు. పోస్టర్ తోనే ఓ రేంజ్ లో హైప్ క్రియేట్ అయింది. పాన్ ఇండియా స్థాయిలో ఇప్పటి వరకూ ఎవరూ తెరకెక్కించని పాయింట్ ని తీసుకుని తెరకెక్కిస్తున్నారు? అన్నది అర్దమైంది. బలమైన కథ, క థనాలతో రూపొందుతున్న చిత్రంగా అప్పుడే



ప్రచారం పీక్స్ కి చేరింది. మరి ఈ పాన్ ఇండియా సినిమా బడ్జెట్ ఎంత అన్నది ఇంతవరకూ ఎక్కడా బయటకు రాలేదు. కథని బట్టి బట్టి బడ్జెట్ కూడా భారీగా ఉంటుందని ఓ అంచనా తెరపైకి వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా కోసం మైత్రీ మూవీ మేకర్స్ 200 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు నిర్మాణ వర్గాల నుంచి తెలిసింది. సినిమాలో సెట్స్ కోసమే 70 కోట్లకు పైగా ఖర్చు అవుతుందిట.

# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య-బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య-బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com